

బీసీలు, దళితుల పక్షపాతి బీజేపీ

3




# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

సోమవారం | 20 | నవంబర్ | 2023 | పేజీలు : 7


నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే

# 90 రోజుల్లో అభివృద్ధి చేస్తా

జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి పురపాలక సంఘంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహరణం వరకు శ్రీరామ్ కాలనీ, జల్ పల్లి గ్రామం, పహాడీషరీఫ్ గ్రామాలలో రోడ్డు షో నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కొత్తపేట, రాయల్ కాలనీ, నబీల్ కాలనీ, అబూబకర్ కాలనీ, వాదియే –జుబాన్, వారిస్ కాలనీ, గ్రీన్ సిటీ, డ్రీమ్ సిటీ ప్రాంతాలలో రోడ్డు షో నిర్వహిస్తూ పలు బస్తీలలో పాదయాత్ర చేసుకుంటూ ప్రజల భాదలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ జల్ పల్లి పురపాలక సంఘంలోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ చాల అద్వానంగా ఉందని, అంతర్గత బస్తీలలో రోడ్డు మార్గాలు పూర్తి స్థాయిలో లేనందున ప్రజలు ఇబ్బందులు ఎదురు కొంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపిస్తోందని, తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 90 రోజులలోనే ఆరు గ్యారంటీ పథకాలతో శ్రీకారం చుట్టనుంది. తనను మహేశ్వరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే జల్‌పల్లి మున్సిపాలిటీపై ప్రత్యేక ప్రణాళికతో 90 రోజులలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీరామ్ కాలనీలో వీరివెంట రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నారవి, జల్ పల్లి లో 16వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యంజాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.


## మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** దేశ చరిత్రలో మాదిగల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేసిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ ని ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్.బి.నగర్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత 60 ఏళ్ల కాలం లో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేస్తున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలోని జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో కేవలం తొమ్మిదిన్నర కాలం లోనే జరిగిందన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ అహర్నిషాలు కృషి – మిగతా 2లో..

## మహేశ్వరం ప్రజానీకానికి సేవ చేసే భాగ్యం కల్పించండి

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** ఎన్నికల వేళ మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పి పార్టీల ఎన్నికల ప్రచారాల జోరు కొన సాగుతోంది. ఇందులోనే భాగంగా బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ జల్ పల్లి పురపాలక సంఘంలోని పహాడీషరీఫ్, జల్‌పల్లి గ్రామం, శ్రీరామ్ కాలనీ మరియు బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామాల్లో ప్రచార రథంపై రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భముగా అడుగడుగునా జన హోరుతో ఘన స్వాగతం పలికారు. – మిగతా 2లో..

# మరికొన్ని రోజుల్లో మహేశ్వరం ఐటి హబ్



**మహేశ్వరం, నవంబర్ 19 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మరి కొన్ని రోజుల్లో ఐటి హబ్‌గా తయారు కాబో తున్నది అని తుక్కుగూడ రావిరాల మహే శ్వరంలో ఫాక్స్ కాన్, అమెజాన్ లాంటి వంద లాది పేరు ఉన్న ఐటి కంపెనీలు వస్తున్నాయని లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతా యని మహేశ్వరం నియోజకవర్గంలోని ఒక గవర్నమెంట్ మెడికల్ కాలేజ్.గవర్నమెంట్ లా కాలేజ్ గవర్నమెంట్ ఫార్మసీ కాలేజీ రెండు డిగ్రీ కాలేజీలు మూడు జూనియర్ కాలేజీలు పాలిటెక్నిక్ కాలేజ్ డైట్ కాలేజ్ మన ఊరు మనబడి కింద నియోజకవర్గంలోని అన్ని పాఠ శాలలకు సొంత భవనాలు కూడా మంజూరు చేయించానని సరూర్నగర్ పరిధిలోని వీ.ఎం హోమ్ నో రానున్న రోజుల్లో ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తా మనీ కొత్తపేట చౌరస్తాలోని పండ్ల మార్కెట్ స్థలంలో 1200 కోట్ల నిధుల తో పెద్ద టీమ్స్ హాస్పిటల్ నెల కోల్పోతు న్నామని వందలాది మంది క్రీడాకారులను తయారు చేస్తున్న సరూర్నగర్ స్టేడియం ను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఆధునీకరించ ఉన్నామని కొత్తపేట చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ అత్యంత ఆధునిక మూడున్నర కోట్లతో ఆధునీకరించారు ఉన్నామని. ఇది అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని. మహేశ్వరం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆరున్నర గంటలకు విక్టోరియా మెమోరియల్ హోమ్‌లోని వందలాది మంది వాకర్స్ ను స్వయంగా కలిసి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో చేస్తున్నటువంటి – మిగతా 2లో..

# మహేశ్వరం ప్రజానీకానికి సేవ చేసే భాగ్యం కల్పించండి

(మొదటిపేజీ తరువాయి)

వినూత్నంగా జేసీబీలతో పూలవర్షం కురిపించారు అభిమానులు. మామిడిపల్లి గ్రామంలో అడుగడుగునా హిందువు మహిళ లు హారతులు పట్టగా, ముస్లిం మైనారిటీ మహిళలు సంప్ర దాయక వస్త్రం దట్టీని అందేల చేతికి కట్టి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. మీ గ్రామంలో ఎవరికైనా తెలంగాణ ప్రభుత్వ పథకాలు వచ్చాయా అని ప్రశ్నించారు. మీరు ఎంతో నమ్మకంగా ఎమ్మెల్యేగా గెలిపించిన సబితమ్మ పార్టీ మారి విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున ప్పటికీ పై చదువులకు వెళ్ళడానికి కనీసం మామిడిపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించలేక పోయిందని గుర్తు చేసారు. మన నియోజకవర్గం లో పేద ముస్లిం మైనార్టీలు లేరా అలాంటప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న పేద ముస్లిం మైనార్టీలకు కేటాయిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఇక్కడి వారికీ ఇవ్వకుండా చాంద్రయన్ గుట్ట , యాఖుత్ పుర, మలక్ పేట్, చార్మినార్ నియోజకవర్గంలోని మజ్లిస్ కార్యకర్తలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. నియోజకవర్గానికి సంబంధంలేని మజ్లిస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే చిత్రాలను ముద్రించి ప్రజలలో బేదాభిప్రాయాలు తెస్తు ఇక్కడి ఓటర్లలో ఆందోళన కలిగిస్తున్నారని అన్నారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు అత్యంత చైతన్యవంతులని, ఈ నెల 30వ తేదీన శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలో కమలం పూవు గుర్తుకు ఓటేసి నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని, తనకు సేవ చేసే భాగ్యం కల్పించాలని అందేల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బస్వ పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరి మిద్దె సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బీజేపీ బడంగ్ పేట్ కార్పొరేషన్ ఓబీసి మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్ యాదవ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చా నాయకుడు ముహమ్మద్ నయీమ్, వేణుగౌడ్, రంగనాథ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## కరచాల ధ్వనులతో కొత్త మనోహర్ రెడ్డికి స్వాగతం



**మహేశ్వరం, నవంబర్ 19 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ప్రచారంకు విశేష స్పందన లభిస్తుంది. తమ వెంటే మేము అని కొత్త మనోహర్ రెడ్డికి ప్రజలు, అభిమానులు బ్రహ్మరథం పడుతున్నారు. కరచాల ధ్వనులతో స్వాగతం పలుకుతున్నారు. కందుకూరు, మఖాన్, దాసర్లపల్లి, పెద్దమ్మ తండా, మణ్యగూడ తండా, నెద్నుర్ పలు గ్రామాల్లో పర్యటించి ప్రతి ఇంటింటికి వెళ్లి బీఎస్పీ పార్టీ మ్యానిఫెస్టోతో పాటు తనను గెలిపిస్తే నియోజకవర్గ పేద కుటుంబాలకు ఉచితంగా 60గజాల నివాస స్థలం, పేదింటి ఇంట్లో పెళ్లికి బంగారు పూస్తే మెట్టెలు, పట్టు వస్త్రాలు, కలర్ టీవీ, ఫ్రిజ్, అల్మరా, మంచం, స్టీల్ సామగ్రి పెళ్లి బహుమానంగా ఇస్తానని కొత్త మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మరికొన్ని రోజుల్లో మహేశ్వరం ఐటి హబ్

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి కార్యక్రమాలు వాకర్స్ కు వివరించారు. విక్టోరియా మెమోరియల్ గ్రౌండ్ లోకి సబిత ఇంద్రా రెడ్డి గారు అడుగుపెట్టగానే మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ వి ఎమ్ హోమ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బేరా బాలన్న నాయకత్వంలో వందలాది మంది వాకర్స్ తో ఘనంగా స్వాగతం పలికారు.రెండు గంటలపాటు ప్రతి వాకింగ్ చేస్తున్న సోదరి సోదరుని కలుస్తూ ఈసారి జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తనను శాసన సభ్యురాలుగా ఎన్నుకోవాలని రాబోయేది తెలంగాణ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు భరోసా ఉంటుందని సరూర్నగర్ రామకృష్ణాపురం డివిజన్లను ప్రత్యేక తో అభివృద్ధి చేస్తానని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డిడివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ యాదవ్, ధర్పల్లి



అశోక్ అంకిరెడ్డి. కొండల్ రెడ్డి లతోపాటు వి.ఎమ్ హోమ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆనంద్ గౌడ్,శ్రీశైలం యాదవ్ ధనుంజయ నేత తడక రమేష్ నేత నాగేష్ గుప్తా లు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని అన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ముసలవ్వ వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి గారని కొనియా డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200 పెన్షన్ ఇస్తే, ముఖ్యమంత్రి కేసీఆర్ ముసలవ్వల ఆత్మగౌరవ సూచికగా ఆసరా పెన్షన్ ను రూ.2016లు అందిస్తూ ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు.ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేని గొప్ప ఆలోచనను ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేద యువతి పెళ్లికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకం ద్వారా రూ.100,116లు, రైతు సంక్షేమం కోసం రైతు బంధు,రైతుబీమా పథకాలను, దళిత జీవితాలు వెలుగులు నింపేందుకు దళిత బంధు అందిస్తున్న మహోన్నత నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.అలాగే మన ఎన్నికల మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తుతున్నాయి అని తెలిపారు.ఉద్యమ సమయంలో ఏనాడు పదవుల కోసం ఆశపడలేదని,ఆనాడు తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై పోరాడమని, ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. కానీ కొంతమంది పదవుల కోసమే రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఉద్యమ మహానేత కేసిఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలోని అమలు కావడం ఎంతో సంతోషమన్నారు.గొప్ప పాలన చేస్తున్న సీఎం కేసీఆర్‌కి ఇలాంటి గొప్ప ఆలోచన,నిర్ణయాలను చేయడం జరుగుతుందని అన్నారు. దళిత బంధు పథకంలో కొంతమంది కావాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఒక్కసారి పథకం అమలు అయితే తొలగించే విధానం ఎక్కడా లేదు అని అన్నారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఇదివరకే వందమందికి దళిత బంధు ఇచ్చామని, రాబోయే కాలంలో మరో 1100 మందికి ఇవ్వనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. దళిత కుటుంబానికి దళితబందు తప్పకుండా వస్తుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ పేరుతో రుణాలు ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకునేది అని అన్నారు. కేవలం దళితుల సంక్షేమానికే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ గారు కృషి చేస్తున్నారు అని అన్నారు. సమాజంలో దళితులకు సమన గౌరవం ఇచ్చే విధంగా,వారి జీవితాలు వెలుగు నింపడానికి దేశ చరిత్రలోనే దళితబంధువు అద్భుత పథకమును ప్రవేశపెట్టిన గొప్ప నేత కేసిఆర్ అని అన్నారు.నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న సీఎం కేసీఆర్ గారిని ప్రతి కుటుంబం తమ పెద్ద కొడుకుగా భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో కొన్ని వేల మందికి ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,తదితర సౌకర్యాలు అందజేయడం జరిగింది అని తెలిపారు.అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఏర్పాటుతో ఉచితంగా నాణ్యమైన విద్య,డా.బి.ఆర్.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్‌తో విదేశీ విద్య సాకారం,కులాంతర వివాహం ప్రోత్సాహం 2 లక్షల 50 వేలు, తెలంగాణకి తలమానికంగా హైదరాబాద్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, తెలంగాణ నూతన సచివాలయనికి డా.అంబేద్కర్ పేరు, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ కి సముచిత స్థానం కల్పించిన కేసీఆర్ గారు,మాదిగ భవనం కొరకు 50 లక్షలు మంజూరు,రైల్వే కమాన్ వద్ద నిర్మించిన పార్కు కి బాబు జగ్జీవన్ రామ్ గారి పేరు,మాదిగల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం,మాదిగల సంక్షేమానికి కేసీఆర్ సారథ్యంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలని స్థాపించి దళితులకు నాణ్యమైన విద్యని ఉచితంగా అందిస్తుంది ప్రభుత్వం,విదేశాల్లో చదువుకొనే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు డా.బి.ఆర్.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ అందిస్తుంది ప్రభుత్వం.

గొప్ప పాలన చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని రాబోయే కాలంలో మరల కేసీఆర్‌ని గెలిపించుకోవడానికి సన్నద్ధమై ఉన్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో జరిగిన సంక్షేమ పాలనతో అంత కేసీఆర్ పేరు నలుమూలల వ్యాపించడమే కాకుండా మొత్తం విస్తరిస్తుందని అన్నారు.అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు గతంలో నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గెలిపించారని,వారి రుణం తీర్చుకునేందుకే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని సుధీర్ రెడ్డి తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో గులాబీ జెండా తప్పక ఎగురుతుందని ఆయన అన్నారు.ప్రజలకు సంక్షేమం, న్యాయం, అభివృద్ధి జరగాలంటే కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.వారి ఆలోచనకు అనుగు ణంగానే సంక్షేమపాలన కొనసాగుతుందని అన్నారు.దొంగ కుట్రలతో దొంగ హామీలతో వచ్చే నాయకుల పని పట్టాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాదిగ సోదరులు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బిజెపి పార్టీలో వణుకు ప్రారం భమైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటెయ్యాలని, కెసిఆర్‌ని హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ మరింత అభివృద్ధి చేయాలి అంటే కారు గుర్తుకు ఓటు వేసి మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడి పాపయ్య,మామిడి రామ చందర్, వైయస్సార్ సిపి బండారు వెంకటరమణ,మల్లెపాక యాదగిరి మరియు భారీ ఎత్తున మాదిగల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిజెపి జెండా సంక్షేమమే మా ఎజెండా.!!!

**ఎల్బీనగర్, నవంబర్ 19 (మనం న్యూస్):** ఈరోజు ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో దుర్గా నగర్ కాలనీ మాధవ నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి శ్రీ సామ రంగారెడ్డి గారిని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. పాల్గొన్న దుర్గ నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, వెంకటేష్, సందీప్, వెంకటరెడ్డి, ఆనంద్, రవి చారి, రామకృష్ణ చారి, మాధవ నగర్ కాలనీ వాసులు మణిపాల్ రెడ్డి, రంగారెడ్డి, మల్లికార్జున్, శ్యాంసుందర్ రెడ్డి, విజయసేనారెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి,



డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వైవి రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాము, బాలరాజ్, శోభన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అమర్నాథ్ వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ప్రమోద్ గౌడ్, వేణు గౌడ్, కార్తీక్, మనీష్, బాలం నాగేష్, బసంత్, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బీసీలు, దళితుల పక్షపాతి బీజేపీ

- రేషన్‌కార్డులు ఇవ్వని కేసీఆర్ కావాలా? ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తున్న మోడీ కావాలా?
- టీఆర్ఎస్ బీఆర్ఎస్గా మారింది.. ఎమ్మెల్యే పార్టీ మారిండు..ప్రజల బ్రతుకులు ఏం మారలేదు
- ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి
- సామ రంగారెడ్డికి బీసీ కులాల సమన్వయ వేదిక మద్దతు

రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ బీసీల పక్షపాతి అని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎల్బీనగర్ బీసీ కులాల సమన్వయ వేదిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యంలో ఆదివారం సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటిస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి మాట్లాడుతూ..బీసీలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఒక బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని సాహసం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు మొత్తం బీజేపీ వైపే ఉన్నారన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలిస్తూ కేసీఆర్ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. కానీ, ప్రజలు ఆయన మాయ మాటలు విని మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలన్నీ మాటలకే పరిమితమయ్యాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఉన్నాయన్నారు. కానీ, బీజేపీ మ్యానిఫెస్టో మాత్రం నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే వారిని కాకుండా పదవి లేకున్నా ప్రజాసేవలో ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల పక్షపాతిగా వ్యవహరిస్తోందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీజేపీదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట తప్పిన కేసీఆర్ ఓ వైపు ఉన్నాడని, ఎస్సీ రిజర్వేషన్లు కట్టుబడి ఉన్న నరేంద్రమోడీ మరోవైపు ఉన్నాడని ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 18 కుల వృత్తులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు. రేషన్కార్డులు ఇవ్వని కేసీఆర్ ఓ వైపు, పేదలకు మరో ఐదేళ్లు ఉచిత బియ్యం ఇస్తున్న నరేంద్రమోడీ మరోవైపు ఉన్నాడని ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కేసీఆర్ టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్గా మార్చాడని, స్థానిక ఎమ్మెల్యే పదవి, ఆస్తుల కోసం పార్టీ మారాడని ప్రజల బ్రతుకులు మాత్రం ఏమీ మారలేదన్నారు. కేసీఆర్ కుటుంబం, అధికార పార్టీకి అమ్ముడుపోయిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుటుంబం ఆస్తులు పెరిగాయి తప్ప ప్రజల స్థితిగతులు ఏమాత్రం మారలేదన్నారు. బీసీబంధు పేరిట కేసీఆర్ ప్రభుత్వం బీసీలను దగా చేసిందన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి సీఎం అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్.కృష్ణయ్య కోసం తాను సీటు త్యాగం చేసి, ఆయనను దగ్గర ఉండి గెలిపించానన్నారు. బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమకారుడికి సముచిత గౌరవం దక్కాలనే ఉద్దేశంతోనే తాను 2014లో కృష్ణయ్యను గెలిపించడం జరిగిందన్నారు. తన త్యాగాన్ని, బీసీల పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధతను గుర్తించి ఇప్పుడు బీసీలంతా తనకు మద్దతుగా నిలవాలని కోరారు. సామాజిక స్పృహ కలిగిన జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ, బీసీ నేత జాజుల శ్రీనివాస్గౌడ్ వంటి వారు బీజేపీకి మద్దతు ప్రకటించడాన్ని బట్టి చూస్తే, బీజేపీకి బడుగు బలహీన వర్గాల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అందరికీ అందు బాటులో ఉండే సామ రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బీసీ కులాల నాయకులు అన్నారు. సామాన్యుల రంగారెడ్డిని గెలిపించుకోవాలి జనసేన ఎల్బీనగర్ ఇన్చార్జి శిరీష కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రజలను తొక్కుకుంటూ పోతుందని, చెయ్యి గుర్తుకు ఓటు వేస్తే ప్రజల నెత్తిన చెయ్యి పెడుతుందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే ప్రజలను పువ్వులలో పెట్టి చూసుకుంటుందని జనసేన పార్టీ ఎల్బీనగర్ ఇన్చార్జి శిరీష అన్నారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఆస్తులు సంపాదించి వాటిని కాపాడుకోవడానికి గెలిచిన తర్వాత పార్టీ మారిన వ్యక్తి ఒక వైపు ఉన్నాడని, గత 16 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డిని మరోవైపు ఉన్నాడన్నారు. మోసం చేసిన వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలన్నారు. శుభకార్యాలకు కుటుంబ సమేతంగా వెళ్లిన మాదిరిగా నవంబర్ 30న సకుటుంబ సపరివార సమేతంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు వేసి సామాన్యుల సామ రంగారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శిరీష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ చందర్జీ, ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్గౌడ్, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్కుమార్, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్మహేశ్వర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు దశరథ్ పాగర్, పొల్కం ప్రశాంత్ ముదిరాజ్, గడ్డి అన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ప్రకాశ్, కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాజేష్, కొత్తపేట ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి శేఖర్ మాదిగ, చంపాపేట ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రాజు మాదిగ, ఎస్సీ మోర్చా కన్వీనర్ గాండె కిరణ్, రజక సంఘం నాయకులు సందీప్, యాదవ మహాసభ సెక్రటరీ రాకేష్ యాదవ్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు విజయ భాస్కర్, వీరశైవ గంగాయత: సంఘం నాయకులు గాజుల స్వయంప్రకాశ్, శ్రీవైష్ణవ సంఘం నాయకులు తిరునగరి కాంతారావు, పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల వినోద్ నేత, తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి కట్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర పెరిక సంఘం యువజన నాయకులు దాసరి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశాం



- 40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి చేశాం: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలో అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి కోసం 40 కోట్లు నిధులు వెచ్చించి, గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశామని విద్యాశాఖ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సరూర్ నగర్ డివిజన్ విఎం హోమ్ గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతా వరణంలో ప్రతి ఒక్కరు సెదదిరేలా,స్వచ్ఛమైన గాలి పొందేలా పార్కుల అభివృద్ధికి, క్రీడా మైదానాల వద్ద సకల సౌకర్యాలు అభివృద్ధి చేశామన్నారు. హైదరాబాద్ మహా నగరంలో గొప్ప విజన్ తో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గములో చెరువుల వద్ద ఓపెన్ జిమ్‌లు, చిన్నారులు ఆడుకోవటానికి క్రీడా పరికరాలు,పచ్చని బయళ్లతో పార్కులను అభివృద్ధి చేశామన్నారు. తెల్లవారుజామునే గ్రౌండ్‌కు చేరుకున్న చేరుకున్న సబితా ఇంద్రారెడ్డి సంపూర్ణ ఆరోగ్యం కోసం మార్నింగ్ వాక్, జాగింగ్, కసరత్తులు చేస్తున్న సీనియర్ సిటీజన్లు, యువత, మహిళలను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా వారంతా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సబితమ్మకు మద్దతు పలికారు.. వారి మద్దతుకు ధన్యవాదాలు తెలుపుతూ మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృద్ధికి బాటలు వేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ,పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో ఇంటింటి ప్రచారంలో శరత్ చంద్ర బొగ్గరపు



ఎల్‌బీ నగర్, నవంబర్ 19 (మనం న్యూస్): ఎల్ బీ నగర్ బారసా అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని చైతన్యపురి డివిజన్ మారుతీనగర్ లో ఎల్ బీ నగర్ బారసా అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన బారసా శ్రేణులు ఈ కార్యక్రమంలో కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్థాం మాజీ చైర్మన్ కోతి నర్సిరెడ్డి శరత్ చంద్ర బొగ్గరపు , హైదరాబాద్ మార్కెట్ మాజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి , ఏమిరెడ్డి భూపేష్ రెడ్డి, మారుతీనగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణమూర్తి బారసా సీరియర్ నాయకులు శ్రీకాంత్, సుధాకర్ మాజీ వార్డ్ మెంబెర్ విజయరాంగా బూత్ కమిటీ సభ్యులు టింకు, రమేష్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ నర్సింహా గుప్తా ఇంటింటి ప్రచారం



ఎల్‌బి నగర్, నవంబర్ 19 (మనం న్యూస్): ఎల్‌బి నగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని చైతన్యపురి డివిజన్ లో ఇంద్రనగర్. కాలనీలో ఎల్ బి నగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కి మద్దతు గా స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఇంటి ఇంటి కి ప్రచారం నిర్వహించినారు, నియోజకవర్గానికి మంచి జరగాలంటే బీజేపీ ని గెలిపించాలని ప్రజలు ను కోరినారు, రుద్రారపు శంకర్ , వినోద్ యాదవ్ , కృష్ణ ప్రకాష్ , విష్ణు, మహేష్, శ్రీనివాస్ చారి మొదలగు వారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి మాజీ అధ్యక్షురాలు చేరిక

- కండువా కప్పి పార్టీలు ఆహ్వానించిన మంత్రి సబిత



రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ మాజీ అధ్యక్షురాలు చామల శైలజ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గము బి అర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవి కోసం కొట్లాటలే తప్ప ప్రజల సంక్షేమం గురించి వారికి పట్టదన్నారు. అనంతరం శైలజ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాటలు తప్ప చేతలు లేవని అన్నారు. నాయకులకు సరైన గౌరవం లేదని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ సాధ్యమని అన్నారు. నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని అన్నారు.

## మీరే నా కుటుంబం సేవ చేసే అవకాశం ఇవ్వండి



**ఎల్‌బి నగర్, నవంబర్ 19 (మనం న్యూస్):** వనస్థలి పురం కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధు యాష్కీ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు తగిన ప్రాతినిధ్యం లభించినప్పుడే వారి సమస్యలు పరిష్కరించ బడతాయి. మీరందరు నా కుటుంబ సభ్యులు, మీ అమూల్య మైన ఓటును హస్తం గుర్తుపై వేసి మీకు సేవ చేసే అవకాశాన్ని నాకు ఇవ్వండి అని కోరారు.

## ఎల్బీనగర్‌లో స్వతంత్ర అభ్యర్థి వినూత్న ప్రచారం



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** ఎల్బీనగర్ ప్రాంతంలో కబ్జాకు గురైన భూములను పేదలకు పంచి యువతకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సాయ శక్తుల కృషి చేస్తానని చెబుతూ వినూత్న ప్రచారం చేస్తున్నారు ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వీరభోగ వసంతరాయలు. ఆదివారం రాజుల కాలం నాటి దుస్తులు ధరించి, చేతిలో ఖడ్గం, గుర్రం పైన స్వారీ చేస్తూ ముందు సైనికులు నడుస్తుండగా ఇద్దరు బౌన్సర్లతో తన కార్యకర్తలు వెంటరాగ ప్రచారం చేస్తున్నారు. ఇతని ప్రచారం తో చూపరులను ఆకట్టుకుంటున్నారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడారు.

## ప్రచారంలో చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎల్ బి నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి కి మద్దతుగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పవన్,కృష్ణా రెడ్డి,నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ,వీరన్న యాదవ్, చిన్న యాద వ్, అంజయ్య, హరిబాబు, నరేష్, చిరంజీవి, శ్రావణ్, జలంధర్, శ్రీకాంత్ ,ప్రమోద్. ,శ్రీనివాస్ యాదవ్ , మహిళలు ,సంగీత, పావని, ఇంద్రా,సరిత , అర్చన, కవిత, అనురాధ, జ్యోతి, టాస్లీమ్, ప్రమీల , శ్రీను, హరిబాబు, అజయ్, భాస్కర్, శ్రవణ్, ఈశ్వర్ గౌడ్,మధు, సంతోష్, నజీర్,శ్రీధర్, సాయి, చింటు, సన్నీ, ప్రణయ్, శ్రీధర్, నవీన్ పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే బిఆర్ఎస్ లక్ష్యం



● మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** పట్టణాల రూపురే ఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే బిఅర్ఎస్ పార్టీ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయపురి కాలనీ, హుడా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల సభల్లో ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ పెరుగు తున్న జనాభా అవసరాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రహదా రుల నిర్వహణ, పచ్చదనం, నర్సరీల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, పబ్లిక్ టాయిలెట్ల కోసం అవసరమైన స్థలాల గుర్తింపు వంటి చర్యలను చేపట్టిందని తెలిపారు.ఎల్ బి నగర్ ప్రాంతంలో వచ్చిన ఫ్లై ఓవర్ లు,అండర్ పాస్ లు సరూర్ నగర్, ఆర్ కె పురం ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుండి విముక్తి కల్పించయన్నారు. స్థానికంగా అధునాతనమైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించబోతున్నామని తెలిపారు. గతంలో మంచినీటి సరఫరాలో ఎన్నో ఇబ్బందులు ఉండేవని, నేడు పుష్కలంగా మంచినీటి సరఫరాను చేపడు తున్నామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం బస్తి దవాఖ నాలను ప్రారంభించామని, వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బి అర్ ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయలకే అందిస్తామని పేర్కొన్నారు. పేద మహిళలకు ప్రతి నెలా 3 వేల రూపాయలను అందిస్తామని, ప్రతీ కుటుంభానికి 5 లక్షల కే సి ఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి శ్రీరామరక్ష: మంత్రి సబితా

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్షా అని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కే పురం డివిజన్ హరి పురి కాలనీ కాలనీ కి చెందిన దాదాపు 100 మంది నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గానికి ప్రవేట్ సంస్థలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించమన్నారు. రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్షాన్ని అన్నారు. నాయకులు గొడుగు శ్రీనివాస్,చేరిన వారిలో బాబా గౌడ్, సాగర్ ,అనిల్ ,మహ్మద్ అజీమ్, మహమ్మద్ హజారుద్దీన్ ,అబ్దుల్



నాది ,యూసుఫ్ పాషా, చంద్రారెడ్డి, రవీందర్, ఆదిత్య, వంశీ ,మహమ్మద్ రఫీ పెద్ద ఎత్తున చేరారు.

## సుధీర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బాంబుట్రీ పార్క్ లోని వాకర్స్‌ను మరియు మన్సూ రాబాద్ డివిజన్ పరిధిలోని సహారాలోని వాకర్స్‌ను కలవడం జరిగింది. అనంతరం సహారా ఎస్టేట్స్ నందు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డికి వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని,వాటిని దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. మరింత అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, జక్కిడి మల్లారెడ్డి, చింతల రవికుమార్, టంగుటూరి నాగరాజు,జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, శివశంకర్, రాంకోటి, బాలరాజు మరియు పలువురు నాయకులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల దీవెనలు - దేవుని ఆశీస్సులు

- మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కొనసాగిన శ్రీరాములన్న పాదయాత్ర



- యువత పోలింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలి
- బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, నవంబర్ 19 (మనం న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్‌లో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పాదయాత్ర చేశారు. ఎంఎంసీ అధ్యక్షులు పెండ్యాల నరసింహా, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గ్రామాల్లోకి రాన్నిచ్చే పరిస్థితి లేదని శ్రీరాములు యాదవ్ గుర్తుచేశారు. మొన్న నేదునూర్, నిన్న గట్టుపల్లి, అకాన్ పల్లిలో మహిళలు, స్థానికులు డబుల్ బెడ్ రూమ్స్, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం ఎదురు తిరిగారని.. ఆ కోపాన్ని ఓట్ల రూపంలో చూపించాలని కోరారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి టాక్సులు, నల్లా బిల్లులు తగ్గిస్తామని హామీ ఇచ్చారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ ప్రజాప్రతినిధులు, స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు, మహి ళా మోర్చా అధ్యక్షురాలు లీలా రవినాయక్ పాల్గొన్నారు.



## పరిగి మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం

- టీ. రామ్మోహన్ రెడ్డి




**పరిగి నవంబర్ 19 మనం న్యూస్ ;** పరిగి మండలము జాఫర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా అడుగడుగునా జన నిరాజనాలతో కొనసాగింది ప్రచార యాత్ర ఈ ప్రచార ఈ ప్రచార యాత్రలో ముఖ్య అతిథులు గా కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ చరణ్ పటేల్ బీదర్ ఎమ్మెల్సీ అరవింద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే అమలు చేస్తామని అన్నారు 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు



## గెలుపు ఆశీర్వాదం ఇవ్వండి

- ప్రచారంలో ఆకట్టుకున్న ఆర్తి రెడ్డి
- పట్టణంలో జోరుగా ప్రచారం



**వికారాబాద్, నవంబర్ 19,మనం ప్రతినిధి :** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి గెలుపు ఆశీర్వాదం ఇవ్వాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. ఆదివారం బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు పట్టణం లోని 6వ వార్డు, 22వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి పాల్గొని రోహిత్ రెడ్డి తరుపున ప్రచారం చేశారు. ఆయా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచారు. ప్రచారంలో ఆర్తి రెడ్డి ముసలవ్వల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సర్కారు పథకాలను అందరికి అమలు చేస్తూ ఆదుకున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి గెలుపు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తా ..!

- కులవృత్తులకు అధిక ప్రాధాన్యత
- 40 చెరువులను తవ్వించేందుకు కృషి
- త్వరలోనే పండుగలా సాయన్న విగ్రహ ఏర్పాటు
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం





**వికారాబాద్, నవంబర్ 19,మనం ప్రతినిధి :**ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తానని బిఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిందన్నారు. ముదిరాజ్‌ల కుల వృత్తుల కోసం బడ్జెట్ లో రూ. 1200 కోట్లు కె టాయించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెరువులను తవ్వించారని, ప్రత్యేక వాహనాలను పంపిణీ చేశారని అన్నారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ లు కీలకంగా ఉంటారని అన్నారు. తాండూరు గడ్డ ముదిరాజ్‌లకు అడ్డగా నిలుస్తోందన్నారు. తాండూరులో ముదిరాజ్ ల కోసం ఎమ్మెల్యేగా 17 చెరువులను తవ్వించడం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే 40 చెరువులను తవ్వించేందుకు కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఇప్పటికే ఎక్కడా లేని విధంగా తాండూరులో 2 ఎకరాలలో రూ. 2 కోట్లతో బీసీ సమీకృత భవన్‌ను నిర్మించుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో ముదిరాజ్ ల ఘనత కూడా ఉందన్నారు. ముదిరాజ్ లు కోరిన విధంగా తాండూరులో ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ భవనం నిర్మిస్తామని అన్నారు. అంతేకాకుండా తాండూరులో పండగుళ్ల సాయన్న విగ్రహాన్ని కూడా. ఏర్పాటు చేయిస్తామన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎవ్వరికి న్యాయం చేయలేదని, పేదలకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హైదరాబాద్, మహబూబ్ నగర్ నియోజకవర్గాల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నేతలకు టికెట్ కేటాయించకుండా అమ్ముకున్నారని విమర్శించారు. అదే తరహాలో తాండూరు టికెట్ ను ముక్కు మొహం తెలియని వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. తాండూరులో సేవ చేయని, మొక్క కూడా నాటని నేతకు గుణపాఠం. చెప్పారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే తాండూరులో ముదిరాజ్ లకు అండ దండలు అందిస్తానని అన్నారు. అంతకు ముందు ముదిరాజ్ యువజన సంఘం నాయకులు ఎస్పీ రవికాంత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం సైకాలజిస్ట్ డా.లక్ష్మణ్ ఇచ్చిన ప్రసంగం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గోల్ మెన్ హైదరాబాద్ లాలుపేట్ లల్లూ ముదిరాజ్, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్. బీఆర్ఎస్ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, మాజీ కౌన్సిలర్ అనురాధ, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం తాండూరు అధ్యక్షులు ఆకుల రాములు ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్. ముదిరాజ్ సంఘం ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తాండూరు ఎమ్మెల్యే ఇంట బర్త్ డే సందడి..!

- ఘనంగా జైదేవ్ రెడ్డి జన్మదినం
- కుమారుణ్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు




**వికారాబాద్, నవంబర్ 19,మనం ప్రతినిధి :** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఇంట బర్త్ డే సందడి నెలకొంది. రోహిత్ రెడ్డి, ఆర్తీ రెడ్డిల కుమారుడు జైదేవ్ రెడ్డి 5వ జన్మదిన వేడుకలను ఆదివారం తాండూరు పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జైదేవ్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తల్లి ఆర్తి రెడ్డిలు జైదేవ్ రెడ్డిని ఆశీర్వదించారు. అదేవిధంగా నాన్నమ్మ జెడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి, తాతయ్య విఠల్ రెడ్డిలతో పాటు కుటుంభీకులు జైదేవ్ రెడ్డిని సల్లంగా జీవించాలని దీవించారు. మరోవైపు సరిగ్గా ఐదేళ్ల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జైదేవ్ పుట్టిన రోజు ఎన్నికల నామినేషన్ ను సమర్పించారు. తాజాగా ఈ సారి ఎన్నికల్లో జైదేవ్ రెడ్డి 5 ఏండ్ల జన్మదినం జరుపుకోవడంతో వారి ఇంట బర్త్ డే సందడి ఏర్పడింది. గత విజయానికి సాక్షిగా నిలిచిన జైదేవ్ పుట్టిన రోజు ఈ సారి కూడా విజయానికి సాక్షిగా నిలుస్తుందని పైలెట్ ఫ్యామిలి అభిలాషించింది.



## మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



**వికారాబాద్, నవంబర్ 19, మనం ప్రతినిధి :** మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి బుల్లెట్స్... ప్రేమాభిమా నాలే నన్ను గెలిపించాయి, తాండూరు ప్రజల అభిమానం మరువలేనిది రెండు సంవత్సరాల్లో తాండూరు రూపురేఖలు మార్చి చూపించా రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి చేసిన ఘనత మీ బిడ్డ రోహిత్ రెడ్డిది కాలుష్య రహిత తాండూరును చేసి చూపించా ఐదు సంవత్సరాల క్రితం కాలుష్యంలో తాండూరు దేశంలో ప్రముఖ స్థానంలో ఉందినేడు 90% కాలుష్యం తగ్గించిన ఘనత రోహిత్ రెడ్డి ది తాండూర్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రి ఐదు సంవత్సరాల



క్రితం రోగులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారుకానీ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ స్థానంలో ఉంది సిటీ స్కాన్ ఎంఆర్ఐ డయాలసిస్ సెంటర్ బ్లడ్ బ్యాంక్ తదితర సౌకర్యాలలో మనం కల్పించుకున్నాం,250 బెడ్లు మనకు అందుబాటులో ఉన్నాయి మాతా శిశు ఆసుపత్రి గతంలో కాగితాలకే పరిమితమైంది నేడు అత్యధిక డెలివరీలు చేస్తూ రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది తాండూర్ నాది నేను ఇక్కడే పుట్టా ఇక్కడే పెరిగా పాత తాండూర్ లో బస్తి దావకాన తెస్తానని చెప్పా, తెచ్చి చూపించా ఇందిరానగర్ లో బస్తి దావకాన చక్కని వైద్య సేవ లందిస్తుంది బషీరాబాద్ లో ఆసుపత్రి తెచ్చి చూపించా ఐదు సంవత్సరాల క్రితం ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎన్ని ...ఇప్పుడు ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు ఎన్నిమైనార్టీ పాఠశాల యూనివర్సిటీని తలపిస్తుందిప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థికి తెలంగాణ ప్రభుత్వం 1,50,000 ఖర్చు చేస్తుంది తాండూరుకు బైపాస్ తెచ్చిన ఘనత నాది 90% ఇంళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లను ఇచ్చి తాగునీటిని అందిస్తున్నది మీ రోహిత్ రెడ్డి11 రోజులు మీరు నా కోసం కష్టపడండి ఐదు సంవత్సరాలు నేను మీకోసం కష్టపడతా తాండూరు ప్రజలకు గౌరవించడమే వచ్చు అవమానించడం కాదు తాండూరు ప్రజలది అమ్ముడుపోయే మనస్తత్వం కాదునా తాండూరు ప్రజలు నా వైపే ఉన్నారు తాండూరు సత్తా మరో 11 రోజుల్లో మీరు చూపించండి విజయం నాది కాదు మీది.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల కోసం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**యాలాల్ నవంబర్ 19 మనం న్యూస్ :** యాలాల్ మండలం పరిధిలో అగ్గనూర్, ఎన్కేపల్లి,పెర్కంపల్లి,పెర్కంపల్లి తాండ, మాల్ రెడ్డిపల్లి, జెక్కేపల్లి, ముకుందాపూర్ గ్రామానికి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలకు దళిత బందు ఒక మోసం ఎన్నికల కోసం గృహలక్ష్మి, దళితబందు అందరికి ఇవ్వాలి. దళిత బందు, గృహలక్ష్మి లబ్ధిదారులకు చేరాలంటే బిఆర్ఎస్ లబ్ధిదారులు బోరు మంటున్నారుప్రస్తుత ఎమ్మెల్యే ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదు అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదనే భయంతోనే నాపై లోకల్ నాన్ లోకల్ అనే అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల కోసం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలన్నీ బిఆర్ఎస్ కుటుంబల దక్కుతున్న అన్నారు,తెలంగాణ కోసం త్యాగాలు చేసింది విద్యార్థులు తెలంగాణా సకాలజనులు కాంగ్రెస్ పార్టీ కానీ నేడు భోగాలు అనుభవించేది మాత్రంబిఆర్ఎస్ నాయకులుపదవుల కోసం పంపకాల కోసం రాజకీయాలు చేసే వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్యే అని అన్నారు ఎన్నికల వ్యవస్థను,రాజకీయాలను భ్రష్టుపట్టించింది బిఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ ఒక రేటు సర్పంచులకు ఒక రేటు అంటూ కొనుగోలు చేసి రాజకీ యాలంటే కొనడం అమ్మడమే అంటున్నారు బిఆర్ఎస్ నాయకులు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కోట్లు ఇచ్చి కొనుగోలు చేసి రాజ్యాంగ వ్యవస్థలను రాజ కీయ రంగాన్ని దిగజార్చింది సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు తాండూ రులో వేల కోట్లతో అభివృద్ధి అంటున్నారు ఇదే అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి లేదా అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అభివృద్ధి పేరుతో భారీ అవినీతికి పాల్పడి వేలకోట్ల రూపాయల అక్రమాసంపాదనతో అహంకారంతో మాట్లాడుతున్న రోహిత్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారు,రోహిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది పిచ్చి ముదిరింది అన్నారు ఎమ్మెల్యే మానసికస్థితి తన చుట్టూ ఉన్న నాయకులే తనకు ఓటు వేసే పరిస్థితి లేదు వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లను చవి చూసిందని ఏ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొగలిగే శక్తి సామర్థ్యం, ప్రజాధారణ కార్యకర్తల బలం ఉండి నిలబడి గెలిచే పార్టీ కాంగ్రెస్ అన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్,మాజీ జడ్పీటీసీరాకేష్, మహారాజ్, యాలాల సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,పెర్కంపల్లి పండరినాథ్ గౌడ్,మాజీ సర్పంచ్ అంజిలమ్మ,చంద్రశేఖర్చంద్రరెడ్డి,కె హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,మైపాల్ యాదవ్, మొగులప్ప ముకుందపూర్ సీనియర్ నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నేను లోకల్ మళ్ళీ ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా..

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 19 మనం న్యూస్ :** బషీరాబాద్ మండలం లో వివిధ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండలం కొతల్లా పూర్ దామర్ చేడ్, అల్లాపూర్ నంద్యానాయక్ తండా, జమ్లా నాయక్ తండ, కొర్విచెడ్, బషీరాబాద్ లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే ఉచిత విద్యుత్ ఉండదు కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఉండదు రైతు బీమా ఉండదు కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తారు పింఛని తొలగిస్తారు అందుకే అందరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారి టీతో గెలిపించాలని కోరారు పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దు తాండూర్ను ఆగం చేయొద్దు రెండు సంవత్సరాల్లో 1670 కోట్లతో తాండూర్ నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేశాను బీఅర్ఎస్ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జరిగే పరిణామాలను వివరించారు. మరియు దామర్ చెడ్ గ్రామంలో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు యువత, బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, గాంగ్వార్, రంగా రెడ్డి అశోక్ గౌతం, ఎంపిటిసి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, మునిందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, భీమ్ రెడ్డి, పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్ రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సి రెడ్డి, వీరారెడ్డి శివ డైరెక్టర్ నర్సిరెడ్డి ఎంపీటీసీ సురేష్ రవి శంకర్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీ కార్యకర్తలు తదితులున్నారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం

- హనుమాన్ మందిర్‌పున నిర్మాణ మహోత్సవాలు



**పెద్దేముల్, నవంబర్ 19( మనం న్యూస్ ) :** పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర్ దేవాలయ పునర్ నిర్మాణ మహోత్సవాలు గత మూడు రోజుల నుంచి ఘనంగా నిర్వహించారు.గురు వారం కలశ పూజ, శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపణ కార్యక్రమంతో పాటు శనివారం గాజపూర్ గ్రామానికి చెందిన రేణుక నరేష్ దంపతులు మరియు హరీశ్వర్ రెడ్డి సంధ్య దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నరేష్ మాట్లాడుతూ మా గ్రామంలో సీతారాముల కళ్యాణం మా చేతుల మీదుగా చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు అలాగే హనుమాన్ మందిర్ ఆలయ పున నిర్మాణానికి నా వంతు కృషి చేశానన్నారు.ఈ సీత రాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సీత శ్రీరాముడు తోడుండాలని కోరుకుంటున్నానానీ తెలిపారు. సీతారాముల కళ్యాణ అనంతరం.రేణుక నరేష్ దంపతులు గ్రామస్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి, సంక్షేమ వైపే మహేశ్వరం ఓటర్ల మొగ్గు చూపాలి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** మహే శ్వరం నియోజకవర్గంలో జరుగుతున్నా అభివృద్ధి పనులను చూసి తనకు ఓటు వేయాలని మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఆదివారం జల్ పల్లి పురపాలక సంఘం పహాడీష రీఫ్, బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగనాయకుల కాలనీ, మామిడిపల్లి గ్రామలలో స్థానిక కార్పొరేటర్లు శివ కుమార్, యతం పవన్ కుమార్ లతో కలసి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మహేశ్వరంలో చెల్లని నాణ్యాలు అని, ఒక పార్టీ మతాల మధ్య చిచ్చు పెడితే, మరో వారంటీ లేని పార్టీ గ్యారంటీలతో ప్రజలను తప్పు తోవ పటిస్తుందని అన్నారు. ఎన్నికలలో గెలవాలంటే ప్రజలకు అభివృద్ధి చేయాలి తప్ప వ్యక్తి గత దూషణలు చేయడం సరైన రాజకీయ నాయకుడి లక్షణం కాదని అన్నారు. గతంలో గెలిపిస్తే తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ సహకారంతో ఐదేండ్లుగా మహేశ్వరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కష్టానికి ఫలితాన్ని ఆశించడానికి మళ్ళీ మీ ముందుకు ఒక అడపడుచుగా, ఒక బిడ్డగా వచ్చానని నాపై నమ్మకంతో మళ్ళీ ఒక్కసారి నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి తనను శాసన సభకు పంపాలని, ముచ్చటగా మూడోసారి తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మహేశ్వరం, నవంబర్ 19 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో రంగారెడ్డి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెండ్యాల ఉమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరి ంత నర్సింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి ంది. గతంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని గెలిపిస్తే దళితుల భూములు లాక్కొని కబ్జాదారులకు కట్టబెట్టారని దళితులు ఈరోజు కాంగ్రెస్ ఐక్య వేదిక సమితి బొమ్మని దయాకర్ తో పాటు రజక సంఘం వారికి ధోభీ ఘాట్ ఏర్పాటు చేస్తామని మోసం చేసినందుకు రజక సంఘం నాయకులు కూడా బీ ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సంద ర్భంగా దాసరి ప్రభాకర్ బ్రమ్మని మధుకర్, జగన్నదం, శివ శంకర్, సంజీవ, నర్సింహా, కిషన్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

# తాండూరులో జనసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- పారదర్శక పాలనే లక్ష్యం : ఎన్.శంకర్ గౌడ్





**వికారాబాద్, నవంబర్ 19,మనం ప్రతినిధి :** తాండూ రులో జనసేన పార్టీ పుల్ జోష్ మీద ఉంది. బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నేమూరి శంకర్ గౌడ్ బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాండూరులో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని విలయమూన్ నుంచి ఇందిరానగర్, పాండురంగ స్వామి దేవాలయం, వీవీహెచ్ఎస్, మర్రిచెట్టు కూడలి, గాంధీ చౌక్, భద్రేశ్వర చౌక్, రైల్వే బ్రిడ్జి, బోనమ్మ గుడి, గ్రీన్ సిటీ కాలనీ, ఫ్లైఓవర్ బ్రిడ్జీ, బస్టాండ్, ఇందిరా చౌరస్తా,భద్రేశ్వర చౌక్, రైల్వే బ్రిడ్జి, బోనమ్మ గుడి, గ్రీన్ సిటీ కాలనీ, ఫ్లైఓవర్ బ్రిడ్జీ, బస్టాండ్, ఇందిరా చౌరస్తా, సాయిపూర్ మీదుగా ర్యాలీ కొన సాగింది. ఈ ర్యాలీలో బీజేపీ నేతలతో పాటు జనసేన నాయ కులతో అభ్యర్థి నేమూరి శలకర్ గౌడ్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. స్వయంగా బైకులు నడిపి కార్యకర్తలు ఉత్తేజ పరి చారు. మరో వైపు ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సంద ర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ తాండూరులో అవినీతికి అస్కారం లేకుండా జనరంజక పాలన అందిస్తామన్నారు. ప్ర ధాని మోడి సంక్షేమ పథకాలు అందరికి అందించడంతో పా టు ప్రతి ఒక్కరికి పారదర్శక పాలన అందించడమే జనసేన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి గెలిపి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్, కౌన్సిలర్ సాహు శ్రీలత, అసె ంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వ ర్, జనసేన నాయకులు అవి పటేల్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఎగిరేది కాషాయ జెండానే

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (మనం న్యూస్):** గత 25 ఏళ్ల నుండి కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని ప్రజలు ప్రత్యమ్యాయం కోరుకుంటున్నారని బిజెపి పార్టీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, యువత ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేసీఆర్‌కు దున్నపోతు మీద వానపడ్డట్టే ఉందని, ఇంతమంది ప్రజల్ని పొట్టన బెట్టుకున్న బీఆరెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే మన కండ్లు మనమే పొడుచుకున్నట్లవుతుందని, మన పిల్లల భవిష్యత్ కోసం, విద్యకోసం, ఉద్యోగాల కోసం బిజెపికి ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ కట్ట, ఇందిరమ్మ కాలనీ, తుర్కయాంజాల్‌లో ప్రచారం చేయడం జరిగింది. యాత్ర పెద్ద ఎత్తున సాగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, కాలని వాసులు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.



# ఇబ్రహీంపట్నంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మండలంలోని జాజౌన్ బాయి, మాన్యగూడ, పోల్కంపల్లి, ఎంగల్ గూడ,నాగన్ పల్లి గ్రామాలలో రోడ్ షో నిర్వహించి, గ్రామాల చౌరస్తాలలో ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి.మంచాల మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఎంగల్ గూడ, నాగన్ పల్లి గ్రామాల నుండి కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి మంచిరెడ్డి గులాబీల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు తథ్యం

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 19 (మనం న్యూస్):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సామ రంగారెడ్డి కి మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకి వేసి ఒకసారి బీజేపీ కీ అవకాశం ఇవ్వాలని డివిజన్ లోని హుడా సాయి నగర్ కాలనీ,సుష్మ సాయి నగర్, హై కోర్ట్ కాలనీ, బీడీఎల్ కాలనీ,ద్వారకమయి నగర్ కాలని, సాయి నగర్ కాలని మరియు పలు కాలనీలలో ఏర్పాటు చేసిన పాదయాత్రలో కాలానివాసులతో కలిసి ఉత్సహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సామ రంగారెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వారు కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

